# పెళ్ళికానుకలు

పెళ్లి పందిరి కిటకిటలాడుతోంది. ఎటు చూసినా ఆనందం పరవళ్లు తొక్కుతోంది. ఓ వేపు వేదికమీద బ్రహ్మాండంగా తలంబ్రాలతంతు జరుగుతోంది. ఊపిరంతా బిగబట్టి మేళం వాయించేస్తున్నారు వాద్యగాళ్లు. శేఖర్ పెళ్లికొడుకు హోదాలో ఒక్కసారి చుట్టూ కలయజూశాడు. ఎదురుగా ఓ గుంపుగా క్లాస్‌మేట్సు అందరూ చిరునవ్వులతో చేతుల్లో పేకట్స్‌తో కనిపించారు. శేఖర్ మెల్లగా తనలో తను నవ్వుకున్నాడు. తనకు రాబొయ్యే కానుకలను గురించి ఏవేవో ఆలోచనలు ఒక్కసారి మనస్సులో మెదిలాయ్! బహుశా సూర్యం టార్చిలైటు తెచ్చుంటాడు వేణు ఫ్లాస్కు చదివిస్తాడు. మురళి ఎంతలేదన్నా ఓ చక్కటి పెన్ ఇస్తాడు. ఇకపోతే రామం చంద్రం బహుశా తన కిష్టమైన బెర్నార్డ్ షా డ్రామాస్ ఏవైనా చదివిస్తారేమో! ఇంతకు ముందెన్నో మార్లు తనకు 'షా' డ్రామాలంటే ఇష్టమని చెప్పాడు గాబట్టి! ఎలా అయితేనేం తన క్కావల్సిన—కోరుకుంటున్న ముఖ్యమైన వస్తువు పుస్తకాలను—తన ఫ్రెండ్స్ చదివిస్తారు!

"ఆ! ఇక చదివింపులు కానీండి!" పురోహితుడి కేక ఒక్క శేఖరాన్నే కాకుండా, మంత్రాల ప్రభావానికి కునుకుపాట్లుపడుతున్న అందర్నీ కూడా లేపేసింది!

ఒక్కుమ్మడిగా పెళ్ళికొడుకు బంధువులు, పెళ్ళికూతురి వేపువాళ్ళూ ముందు కొచ్చారు. పోటాపోటీలమీద చదివించేస్తున్నారు ఇరుపక్షాలవాళు. శేఖర్ పక్కన కానుకల లిస్టురాసు కోటానికి ఆనంద్ కూచున్నాడు. ఎవరో ఓ వెండికప్పు చదివించి వెళ్ళారు. ఆనంద్ చిరాగ్గా అన్నాడు మెల్లిగా "శేఖర్! చూడావూ అందరూ ఏ వెండి కప్పో, డబ్బో చదివించడమే కానీ—ఈ నవ్య సాహిత్యాన్ననుసరించి ఏదైనా చక్కటి డిటెక్టివ్ నవల ఏదైనా చదివిస్తాడేమో చూడు!"

శేఖర్ 'ఊ' అంటూ చిరునవ్వు నవ్వాడు.

బంధువుల చదివింపు లయిపోయాయ్. శేఖర్ ఫ్రెండ్స్ షుమారు ఇరవై మంది తోసుకుంటూముందు కొచ్చారు.

పురోహితుడి చేతికివ్వటం-ఆయన మళ్ళీ మంత్రాలతో ఆ కానుకనందజెయ్యడంఏమంత తాజాగా లేదనుకున్నారేమో-ఎవరికి వాళ్లు ఎదురుగావచ్చి నిలబడి పేరు చెప్పుకుని ఆ

## పవని నిర్మలప్రభావతి

వస్తువునిచ్చిపొయ్యే ఏర్పాటుచేసుకున్నారు. మొదట సూర్యం ముందు కొచ్చాడు. ఇంగ్లీషులో శేఖర్‌ను దీవించి పాకెట్ విప్పి ఓ పుస్తకం ఇస్తూ అన్నాడు: భయంకర డిటెకివ్ నవల అనుకోని హత్య!"

"శేఖర్ విస్తుపోయాడు పుస్తకొన్నందుకుంటూ.

ఆనంద్ హాయిగా నిట్టూర్చాడు రాసుకుంటూ.

వేణు వచ్చాడు-మామూలుగానే అతనూ బ్లెస్సింగ్స్ చెప్పి పుస్తకొన్నిస్తూ గర్వంగా చూచి అన్నాడు; "మరో శవం!"

శేఖర్‌కు కళ్లు తిరిగాయి! వాచ్ కేసి చూశాడు పిచ్చిగా. ఒంటిగంట!

రామం, చంద్రం గబగబ చదివారుఒక్కసారే! "మూడు హత్యలు!", "నాలుగు శవాలు!"

ఈసారి ఆనందమోహన్ కూడా కొస్త చలించక పోలేదు.

శేఖర్‌కు మాత్రం మరేం వినిపించటం లేదు.

వరసన చెప్పుకు పోతున్నారు బహుమానాల పేర్లు.

"కాల్చిన శవం!"

"కాలని శవం!" (భీభత్స, భయంకర రసాలసమ్మేళనం)

"కాలీ కాలని శవం!"

"గదిలో హత్య!"

"మేడమీద హత్య!"

"అంతు తేలని హత్య!" (హృదయ బలహీనత కలవాళ్ళు చదవవలదని ప్రార్థన.)

"ఇది హత్యే"

"ఆత్మ హత్య కాదు!"

ఆనంద్ బరువుగా నిట్టూరుస్తూ మొహాన్నున్న చెమటను ఓసారి ఘట్టిగా తుడుచుకున్నాడు కర్చీఫ్‌తో!

చుట్టూ నిల్చుని వింత చూస్తున్న "దాదస్తుల" మొహాలు నల్లబడ్డాయి.

అప్పటికే శేఖర ఒళ్ళు చెమటతో తడిసి ముద్దయిపోయింది.

రుసరుసలాడుతూ ఓ పెద్దమనిషి ఇవతలి కొచ్చాడు.

"ఇంకావున్నాయా చదివింపులు. రెండు గంటలు కావొస్తోంది. ఈ తంతు ముగిస్తే-కాస్త తిండిక ఏర్పాటు చేస్తాం!"

ఆయన మొహం, ఆకలితో కోపంతో కొరివిలా వుంది.

"ఆ! ఆ! అయిపోవచ్చింది మరో రెంతే రెండు! ఆ! ఎవరిదో కంఠం వినిపించింది.

వెంటనే వరసన "బయటపడిన హత్య!" "దారుణహత్య!" అంటూ వినిపించాయ్. కీచుగా "శవాలశ్రేణి" వినిపించిందో కంఠం.

"ఇంకా ఏదైనా..." ఎవరిదో గొంతుక వినిపించిన మధ్యలోనే.

శేఖర్ గొంతు వినిపించింది పెద్దగా "పెళ్లికొడుకు ఆత్మహత్య!" మరు నిముషంలో చిరాగ్గా, ధుమధుమలాడుతూ శేఖర్ పెళ్లి పీటల మీదినుంచి లేచివెళ్లాడు.

షుమారుగా ఓ షాపు పెటడానికి వుపయోగించే పుస్తకాలకటను చేతిలోపట్టుకుని నిట్టూరుస్తూ, నడుములు సరిచేసుకుంటూ లేచాడు ఆనంద్! ★



యునైటెడ్ కన్సర్న్,
మద్రాసు-బ్రాంచి విజయవాడ.

### అధైర్యపడవద్దు

శాస్త్రీయమైన, నిజమైన SEX—ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డాక్టర్ రత్నం సన్స్, (Estd 1904)
ములకపేట బిల్డింగ్సు, హైదరాబాద్-2.
(దక్కన్)